"ఒస్తున్నా, ఒస్తున్నా!" గబగబా చీర వొంటికి చుటబెట్టుకుంటూ అంది. నీలవేణి.

"ఆ తలుపు కొట్టేవాడు ఆగడేం; వాడి మొహం మండ," అని విసుక్కుంది. "లైటు స్విచ్చెక్కడుందో కనబడి చావదు?" అనుకుంటూ సత్యారావుని నిద్ర లేపింది. "ఊఁ" అని మూలిగి, అటువేపు వొత్తిగిలాడు సత్యారావు. "ఎవరో తలుపు కొడుతున్నారేవండి!" అంది నీలవేణి. "షటప్ అండ్ స్లీప్!" అని నీలవేణి చెయ్యి పట్టుకుని లాగాడు సత్యారావు, "ఏడ్సినట్టే వుంది. సడసం" అంటూ రెండో చేత్తో అతని నడుం మీద వొక్కటిచ్చుకుంది.

"లెండి!" అని గద్దించి, మంచం కాళ్ళ వేపున్న లుంగీని అతనిమీద పడేసింది. అంత చీకట్లోనూ నీలవేణి ఒంటినిండా బట్టలు కట్టుకున్నట్టు కనిపెటి తక్కున లేచి కూర్చున్నాడు సత్యారావు. తలుపుచప్పుడు అలా వినబడుతూనే వుంది. క్షణంలో మత్తు వదిలింది. మరుక్షణంలో లుంగీ వొంటికి చుట్టబెట్టుకుని స్విచ్చిబోర్డు దగ్గరికెళ్ళి లైటేశాడు.

"అయ్యో! పైటంచు లోనకెళ్ళిపోంది!" అంటూ బాత్‌రూంలో దూరింది నీలవేణి: జాకెట్టుకి బొత్తాములు పెట్టుకుంటూనూ.

తలుపలా చప్పుడవుతునే వుంది.

"ఎవడ్రా నీయబ్బ!" అంటూ తలుపు గడియ తీశాడు సత్యారావు. తలుపు సగం తెరవగానే తలుపు కొడ్తున్న వారెవరో తెలిసిపోయింది.

సత్యారావుని తన చేతిలోవున్న కర్ర ముక్కతో పక్కకి తోసేస్తూ లోపలికొచ్చేడు వెంకటస్వామి. అతని వెనకాలే

సుబ్బయ్యకూడా గదిలో దూరేడు.

"అదేదీ?" అని దబాయించాడు వెంకటస్వామి.

"మాటలు తిన్నగా రానీ. అదీ, ఇదీ అన్నావంటే మర్యాదగా వుండదు!"

"షటప్! గొప్ప మర్యాదస్తుడివి బైల్దేరేవు. బ్రాందీవాసనా నువ్వూను! .... సుబ్బయ్యా. చూడు, బాత్రూంలోగాని దూరిందేమో?"

సుబ్బయ్య బాత్ రూం దగ్గరి కెళ్ళి తలుపు మీద చెయ్యి వేశాడు "ఆగండి! చీర కట్టుకుంటూ వుంటే ఏమిటా గొడవ? అసలెవరూ, వచ్చింది?" అని అరిచింది నీలవేణి.

చేతిలో కర్రతో బాత్రూం తలుపు మీద కొట్టాడు సుబ్బయ్య "ఎవడా? నీ రంకు మొగుడు!" అన్నాడు ధాష్టీకంగా.

"ఇట్రా, బ్రదర్!" అని సత్యారావు సుబ్బయ్య చెయ్యిపట్టుకొని గది మధ్యకి లాక్కొచ్చాడు. "ఏంటీ, మీ ఉద్దేశం?" అన్నాడు అతిధులిద్దర్నీ వుద్దేశించి.

వెంకటస్వామి జేబులోంచి పుస్తకం, పెన్సిలూ తీశాడు. "రానీ, ఆశాల్తీని కూడా" అన్నాడు సుబ్బయ్య.

"ఏటా యేషం. లుంగీ నువ్వూను. సొక్కా యేస్కో. తొరగా యెళ్ళాలిమనం. మీ ఒక్కళ్ళతోనే కూకోమంటావేటి, తెల్లారే వరకూను!" అని సత్యారావుని కర్రతో పొడిచాడు వెంకటస్వామి.

"అడ్డమైన రకాల వాళ్ళనూ చూసి చూసి మీరు బొత్తిగా మంచీ మర్యాదా మర్చిపోయారల్లేవుంది! ముందు బైటకి పదండి! కింద కౌంటర్‌దగ్గర తేలుస్తాను మీ సంగతి. మేనేజర్ వున్నాడా?" అన్నాడు సత్యారావు.

వెంకటస్వామి నవ్వాడు. "ఏంటి.

బెదిరింపు

నాలుగేళ్ళ అబ్బాయి. అమ్మ ఒడిలో కూర్చుని "అమ్మా-నేను-పెద్దకే-మరే-పట్టుచీర-రవ్వల గాజులు-ఇంకానే మోటారు కారూ కొని పెడతానే" అన్నాడు ముద్దు ముద్దుగా. తల్లి "మా బంగారు కొండే! అమ్మంటే నీ కెంత ప్రేమరా!" అని బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకొంది. ఒకగంట తర్వాత అబ్బాయి అల్లరి చేస్తూంటే వీపుమీద ఓ దెబ్బ వేసింది. కుర్రాడు సీరియస్‌గా నిలబడి వేలుపెట్టి చూపుతూ "అయితే నీకు పట్టుచీర కొనను" అని బెదిరించాడు.

పోలిక

అల్లుడు : మీ అమ్మాయిని నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. ఆమె కేమైనా కాస్త బాధ కలిగితే నేను నరకయాతన అనుభవిస్తున్నానండి

పిల్లతండ్రి : నిజమే మరి! మా పిల్ల అంతా తల్లిపోలికే!

—జె. రాఘవేంద్రరావు, గుడివాడ

కిందికెళ్లి మాట్లాడేది? తొరగా రూంకి తాలంఏసి మాతో బయిలెల్లండి"

బాత్‌రూం తలుపు తోసుకుని వచ్చింది నీలవేణి. "ఇదేంటండీ ఈ అల్లరి?" అంది సత్యారావుతో. వచ్చిన వాళ్ళెవరో తెలుసుకుని.

సుబ్బయ్య పకాలుమని నవ్వుతూ వంగాడు. "మందు కొట్టేసింది గురూ, లంజ!" అని ముక్కుమీద రుమాలు పెట్టుకున్నాడు,

మెరుపులా సుబ్బయ్యమీద పడింది నీలవేణి. "లంజంటావురా, నీ మొహం మండా!" అంటూ, సుబ్బయ్య చంకలో వున్న కర్ర తీసుకుని. రెండు చేతులతోనూ పట్టుకుని. సుబ్బయ్య వీపుమీద గట్టిగా రెండు పాదులు బాదింది. "ఎంత దెబ్బకొట్టావే నీయమ్మ!" అని సుబ్బయ్య ఆమె మీద పడి, చెయ్యి మెలితిప్పి, కర్ర లాక్కున్నాడు.

నీలవేణి సుబ్బయ్యను కొట్టడం ఆశ్చర్యంగా చూస్తున్న వెంకటస్వామికి. తన చంకలో వున్న కర్రను సత్యారావు లాక్కోడం తెలీలేదు. సత్యారావు ఆ కర్రతో సుబ్బయ్యను నాలుగేశాడు. సుబ్బయ్య ఇన్నాళ్ళూ తన కర్రతో నిస్సహాయుల్ని కొడుతూ బాదడమేగాని, ఎన్నడూ ఒక దెబ్బ తిన్న పాపాన్న పోలేదు; ఎప్పుడో ట్రెయినింగ్‌లో తప్ప. ఈ హఠాత్ దాడికి సుబ్బయ్య సిద్ధంగా లేడు. అతడి కర్ర కిందపడిపోయింది. "బాబో" అని అరుస్తూ, గెంతి వెంకటస్వామి పక్కకి చేరాడు.

సత్యారావు ఒగరుస్తూ "ఎన్నిగుండెల్రా నీకు? నా వైఫ్ వొంటిమీద చెయ్యేస్తావా?" అన్నాడు.

"నే నంటూనే వున్నాను గురూ, ఆళ్లేదో ఫామిలీ అయ్యుంటారని, నామాటిన్నావు కావు" అన్నాడు సుబ్బయ్య బాధగా.

కిందినుంచి కఠోరంగా ఈల వినబడింది.

"ఎస్కేప్" అని రూంలోంచి బయటికి పరుగెత్తాడు వెంకటస్వామి. తలుపు దగ్గర నిలబడి సుబ్బయ్యకి రమ్మని సౌంజ్ఞ చేసి. సుబ్బయ్య తలుపు దాటగానే తలుపు గడియ బైటనుంచి వేసి "నువ్విక్కడే వుండు!" అని కిందికి దిగాడు.

నీలవేణి పరుపుమీద బోర్లాపడుకుని ఏడవ సాగింది.

"నీలా! ఏంటది? ఏం ఫర్వాలేదు, లేచి కూర్చో" అని చేతిలో కర్రను మూలకి విసిరేసి. ఆమె పక్కనే కూర్చున్నాడు సత్యారావు. ఆమెని తన కెదురుగా తిప్పుకోడానికి ప్రయత్నించాడు.

"వెధవ దేశం, వెధవ మనుషులూను!! ఛీ!" అంటూ లేచి కూర్చుంది నీలవేణి. "కింద ఇంకా బోలెడుమంది వున్నట్టున్నారు. ఏం చేస్తారో ఏమో, వీళ్ళ దుంపతెగ!" అంది

"వాళ్ళ మొహం. వాళ్ళేంటి జేసేది, బూడిద! ఏమన్నా తప్పు జేస్తేగా, మనం?"

"వాళ్ళ దృష్టిలో తప్పేనేమో, మనం చేసింది?"

* * *

"ఒకప్పుడు నా దృష్టిలోనూ తప్పే!" అనుకుంది నీలవేణి.

రెండేళ్ళ కిందట వొకనాడు ఆలస్యంగా యింటికి చేరిన సత్యారావుని అడి



గింది. "ఏమిటండీ ఆ వాసన? కొంప తీసి—"

"నే నెవరి కొంపా తియ్యాలా, ఫ్రెండ్స్ నలుగురూ పార్టీ అన్నారు వెళ్ళొచ్చానంతే. నేనేం తాగి తాగి తాగి ధరణిపై బళ్ళా"

"బాగానే వుంది కవిత్వం. పార్టీ అనంగానే పోవటమేనా? తప్పించుకోటం చాతగాలేదా లేక ఇష్టమో అలవాటో ఏర్పడిపోయిందా యీ సరికే?"

"అలవాటేంగాలా."

"అలవాటు కాలేదంటున్నారు. అంటే కొన్నాళ్ళయిందన్నమాటేగా, ఇది మొదటి తడవకాదు."

"ఆ, ఎడాదవలా, మరి?"

"మరింతకు ముందెప్పుడూ వాసనగా లేదే!"

"అట్టాట్టా, నువ్వొళ్ళో లేనప్పుడో, బైటజేరినప్పుడో పెట్టుకుంటున్నాంగా."

ఆ తరువాత వొక నెలకి—

"మళ్ళి యివ్వాళ కూడా పార్టీయేగా?"

"ఎట్టా దెలుసుకున్నావే, ని అసాధ్యం గూలా!"

ఎట్టానో యేం? గుప్పున వాసన గొడుతుళ్ళా?"

"కొడితే కొట్టిందిలే— ముందన్నం వొడ్డిచ్చు. ఆకలవుతా వుంది."

"మీరే వొడ్డిచ్చుకోండి. నాకా వాసన వెలపరంగా వుంది. మీ పక్కన కూర్చుంటే నేదిన్నది కాస్తా వాంతయ్యేను!"

"సర్లే—!"

"ఎంత ఖర్చవుతుందండి. ఒకో తడవ 'పార్టీ'కి?"

"ఆఁ ఎంతో ఎందుకవుతుంది? తలా యిరవై-"

మళ్ళీ నెల్లాళ్ళకి.

సాయంకాలం అతను బయల్దేరేముందే అడిగింది. "ఏందో మా వుషారుగా వున్నారు, మళ్ళీ ఏదన్నా పార్టీనా?"

"ఆ; చెప్పటం మర్చా! వొచ్చేప్పటికి పదకొండు కావచ్చు."

"ఇరవైలూ పాతికలూ తగలేసి బైటెక్కడో తాక్కపోతే మీ క్కావల్సినమటుకు పదో, పదిహేనో పారేసి అదేదో యింటికే తెచ్చుకు తాగరాదు?"

"తాగొచ్చనుకో. అయితే నలుగుర్తో తాగినప్పటి మజావుండదు. ఏవో కబుర్లూ అవీ వుంటాయిగా."

"ఏం కబుర్లేం మహా! జీతాలు, యింక్రిమెంట్లు, ప్రమోషన్లు యివేగా! కాకపోతే ఆఫీసర్ల మీదనో లేడీ ఎంప్లా

మాటల వ్యాపారీ!

పదాల బొమ్మలకు
రంగులు హంగులు దిద్దే
మాటల వ్యాపారీ ఓ కవీ!
నువ్వు పాడినా
విప్లవించమని గొంతినా
అంతా పదాల గారడే!
రాళ్ళు పగులగొట్టే చేతుల
బానిస వృత్తుల
విముక్తి గీతం
నీ శబ్దాల అబద్ధాలను
విడిపించేదాకా
నువ్వు వొట్టిమాటల వ్యాపారివే!

— నిఖిల్

✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧✧

యీస్‌మీదనో అవాకులూ చెవాకులు — అంతేగా!"

"నీదుంపతెగ చూసినటు చెబుతున్నావే?"

"ఆ మాశాకాబట్టే అంటున్నా. పోయిన తడవ మా అక్కగారూ వెళ్ళాగా. బావగారు మీకు మల్లే బైటకి పోడు! నాతో తాగాలనుకుంటే వాళ్ళు నా యింటి దగ్గరే అఘోరించండంటూ ఇంట్లోనే పెడతారు. దుకాణం!"

"ఇంతకీ యామంటావు?"

"ఏం లా, ఆ చెప్పుకునేవి మా లావు కబుర్లు గాకపోతే ఇంటికి తెచ్చుకుని తాగమంటున్నా. బైటికి పోవటం, మీ దాతృత్వం కనిబెట్టి వాళ్ళంతా మీతో యాభైలూ, వందలూ ఖర్చు జేయించటం! అట్లాంటి వాళ్ళకు దూరంగా వుంటం మంచిదంటున్నా."

ఆ రోజు ఎనిమిది గంటలకే వచ్చేశాడు సత్యారావు. కొడుకు నిద్రపోతూ వుండడం గమనించి—"కాసిని వేరుశనగపప్పులు వేయించి కారం చల్లు. నూనెక్కువ వెయ్యమాకు. వీధి గుమ్మంలో బడ్డీ కుర్రాణ్ణి కేకేసి నాలుగో. ఆరో సోడాలు పెట్టి తెమ్మను. ఈలోగా నేను స్నానం గానిచ్చొస్తా" అన్నాడు.

"ఏం కథ?"

"ఇంట్లోనే తాగమన్నావుగా!" అని జేబులోంచి సీసా తీశాడు సత్యారావు.

"ఉఁహూఁ!" అని, సీసా అందుకొని "బ్రాందీ" అని చదివి, "ఈ సీసా ఎంత కరీదుంటుందేం?" అంది నీలవేణి.

"పందొమ్మిది! మనకైతే పద్దెనిమిది!!"

"అంత వాడుకగా కొనుక్కుంటున్నారాయేం!?"

"వాడుకా గాదు, నీ బొందా గాదు. ఆ బ్రాందీషాపు సేల్సుమన్ తమ్ముడు మా ఆఫీసులో ప్యూను!"

బజార్లోంచి తెచ్చుకున్న చిప్స్ తింటూ ఒకసారి పోసుకున్నది అరగంటపాటు తాగడం చూసింది నీలవేణి. ఈ లోగా వేరుశనగపప్పులు వేయించి చిన్న ప్లేట్లో పెట్టి అతని ఎదురుగా కూర్చుంది. అతను కొంతసేపు రేడియో వింటూ పిల్లాడి హోంవర్కు దిద్దాడు. ఒక ఉత్తరం రాశాడు. అవన్నీ అయినాక ఏదో పుస్తకం తీసి చదవసాగాడు. గ్లాసు పావు గంట పాటు ఖాళీగానే వుంది.

నీలవేణి ఏదో కుట్టుకుంటోంది అక్కడ కూర్చుని.

"ఎట్లా వుంటుందేం, రుచి?" అని అడి



సంప్రదాయ మాధురి

మందార మకరందాలు

శ్లో॥ చంద్రోక్షయీ ప్రకృతి వక్రతనుః కళంకీ।
దోషాకరః స్ఫురతి మిత్ర విపత్తి కాలే।
మూర్ధ్నా తథాపి సతతం ధ్రియతే హరేణ।
నైవాశ్రితేషు మహతాం గుణదోష చింతా॥

సహజంగానే చంద్రునికి క్షయం వుంది. వక్రమైన శరీరం—కళంకిన్నీ. మిత్రునికి ఆపత్తు వచ్చిన సమయంలో ఉల్లాసంగా వుండే దుస్స్వభావమున్నూ.... అయినా చంద్రశేఖరుడు నిరంతరం అతన్ని తలమీద పెట్టుకుంటూనే వున్నాడు. మహాత్ములు తమ ఆశ్రితుల మంచి చెడ్డలు విచారణ చేయరుగదా!

కంఠస్థం చేయాలి

గింది, అతను రెండోసారి గ్లాసులో పోసుకుంటూవుండగా.

"కొంచెం చేదుగా, కొంచెం వగరుగా,"

"అందుకేగావును, ఈ శనగపప్పులూ, చిప్సూ అవీను. బావగారు జీడిపప్పులు తప్ప మరోటి వల్లగాదనేవారు- బోలెడు ఖరీదు !

"అయనకేం, నా జీతానికి మూడురెట్లు ఆయన ఎడంచేతిసంపాదనే వుంటుందాయె.

అతను సోడాకొట్టి గ్లాసులో పోసుకున్నాడు, కిటికీలోంచి గ్లాసుఅందుకుని "ఏదీ ఇందులో నాగ్గూడా పొయ్యండి, ఎట్టావుంటుందో చూతాం" అన్నది.

సత్యారావు నిర్ఘాంతపోయాడు. మరుక్షణంలో "అమ్మనే తెలివి పాడుగాను ! ఇందుకా ! ఇంటికి తెచ్చుకో మన్నది ?" అని జోకు వేశాడు.

"అదేం కాదు. ఆ సీసాలో దంతా మీరొక్కరే తాగేస్తే నా అయిదవతనం యామయ్యేనో అని," అని నవ్వింది నీలవేణి.

*　　*　　*

అది మొదలు – అతను బయటెక్కడా తాగడంలేదు. ఆమెకి చేరాలనుంటే చేరుతుంది, లేకపోతే ఒక లిమిటు పెట్టి అతన్ని ఆపేస్తుంది. అది కాస్తా అయ్యాక అతను దాదాపు రెండు గంటలపాటు రెండు రెట్లు వుత్సాహంతోవుండగలగడంతో మెకెమచ్చటగా వుండేది. మొగుడూ, పెళ్ళాం అన్నాక ఒకరితో వొకరు అబద్ధాలాడుకోడం, లోపల అసహ్యాలు పెంచుకుని పైకేమో చిరునవ్వులూ కృత్రిమ ప్రేమలూ వొలకబోసుకోడం బావుండదని వాళ్ళిద్దరికీ అనిపిస్తుంది.

ఒక్కడే కొడుకు, వాడు రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్నాడు. వాళ్ళు "పేరెంట్స్ డే" జరుపుతున్నారు రేపు. ముందురోజు రాత్రికి చేరుకొమ్మనీ, ఇట్లా వచ్చే తల్లిదండ్రులకి వసతి భోజనం ఏర్పాటు చేస్తున్నామనీ స్కూలు వాళ్ళు ఆహ్వానంలో రాశారు. కాని ఇక్కడికి చేరేసరికి అటువైపువెళ్ళే ఆఖరి బస్సు వెళ్ళిపోయింది. ఖచ్చితంగా వస్తామని రాసి, అక్కడికి చేరకపోయినందుకు వాడక్కడ ఎదురుచూస్తూ భంగపడి మిగతా పిల్లలమధ్య అవమానమో, చిన్నతనమో లోటో పొంది వ్యధ చెందుతాడేమోనని. ఇక్కడ లాడ్జిలో డబుల్‌రూమ్ తీసుకుని. ఫోన్ చేశాడు సత్యారావు ఫలానా బస్‌స్టాండ్ దగ్గర ఫలానాలాడ్జిలో వున్నామని; పొద్దుట ఘనుడినో వస్తామనీ అప్పటిదాకా ఒక మెషాటు వరికి ; ఆ పిల్లాడు తనకి బాగా తెలుసనీ, కబురు తప్పకుండా చెబుతాననీ అన్నాడు.

రాత్రంతా ఎలా గడపడం అనే విషయంమీద ఇద్దరికీ రెండు అభిప్రాయాలు ఇప్పుడేకాదు, ఎప్పుడూలేవు. అందుకోసమా ; ఈ సారి కాలక్షేపం చేయక-చాలా రోజులు దాదాపు మూడు నెలలు అయింది!

*　　*　　*

పది నిమిషాలయ్యేసరికి మళ్ళీ వరండాలో బూట్ల చప్పుడైంది, తలుపు తెరుచుకు వచ్చారు: వెంకటస్వామి సుబ్బయ్య "రమేష్."

రమేష్ లోపలికొస్తూనే - "ఏ వూరు?" అని అడిగాడు సత్యారావును.

"అవనిగడ్డ!"

"అంటే ఎక్కడ?"

"కృష్ణా జిల్లా, దివితాలూకా, ఆ మాత్రం తెలీదు?"

"ఈ అమ్మాయెవరు?"

"నా వైఫ్"

"ఈ సంగీతం చాలా మంది పాడేరు. నిజం చెప్పు!"

"'నిజం చెప్పండి'— అని వుంటే, మీమీద గౌరవం కలిగేది నాకు.... మీరు కూడా వాళ్ళలాగానే మాట్లాట్టం విచారకరం. "నేనే - మొదటిసారి గనక వూరుకొంటున్నా. నేను నిజమే చెప్పాను. షి ఈజ్ మై వైఫ్."

"నేన్నమ్మను. మీరు, నలుగురూ మెసిలే చోట, ఒక స్త్రీని గుప్తపరిచి; ఆమెతో వ్యభిచారం చేస్తున్నారు. అందుకని మీ పైన చర్య తీసుకోమని సిఫార్సు చేయాలి. మీరు మాతో రావలసివొస్తుంది!" అని రమేష్ వెంకటస్వామికీ, సుబ్బయ్యకీ సౌంజ్ఞలు చేశాడు.

సత్యారావు తనవెపు వస్తున్న ఆ యిద్దర్నీ చూసి "ఇదుగో సోదరులూ, మీ రెండు కర్రలూ అక్కడున్నాయి; పట్టుకుపోండి. మరి మీరు ముగ్గురూ వెంటనే బయటికి నడవండి. మేం ఈ రాత్రికి ఈ రూం విడిచి రాం, నా పేరు, అడ్రసూ లాడ్జి రిజిష్టర్‌లో రాశాను. మేం యిద్దరం వచ్చాం, ఆ ప్రకారమే అక్కడ రికార్డ్స్ చేశాను, మేం యిద్దరం భార్యా భర్తలమని

అక్కడ రాశాను. అలాగే చెబుతున్నాం కూడా. మీరు నమ్మకపోతే మీ ఖర్మ. అడ్డమైన రకాల వాళ్ళను చూసి చూసి మీకు మనుషుల మీద, మనుషుల నిజాయితీ మీద నమ్మకాలు పోతే దానికి మే మేం చెయ్యం? గుడ్ నైట్!"

"ఇదుగో, చూడండి, మిష్టర్! ఈ తాటాకు చప్పుళ్ళకి మా కుందేళ్ళు బెదరవు. మీరు మర్యాదగా మా వెంటరండి. యు ఆర్ వేస్టింగ్ అవర్ టైమ్!" అన్నాడు రమేష్.

"తొందరపడకండి. మేం భార్యాభర్తలమని చెబుతున్నాం. అలాగని కాగితం రాసిమ్మంటేకూడా యిస్తాం; ఇద్దరం సంతకాలెడతాం. ప్రొద్దుట, మీరూ తప్పదూ అన్నట్టయితే ఒక ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు దగ్గరకొస్తాము. మా పక్షన్నీ మాను కొని అక్కడ వారు కోరితే డిపాజిషన్స్ యిస్తాము. అంతేకాని ఈ అర్ధరాత్రి ఇంతసేపు మీ మాటను ప్రతిఘటించి ఇప్పుడు మీకు లొంగిపోయి మీ వెంటపచ్చి ఆపదలను కొని తెచ్చుకోటానికి సిద్ధంగా లేం."

"ఆపద లేమిటి?"

"ఏమో! అవి ఎలా వస్తాయో!? ఆ మధ్య ఎక్కడో ఒక జంట సినిమానుంచి వస్తూవుండగా ఎవరో ఆపి; ఆ పురుషుణ్ణి హత్యచేసి స్త్రీని గర్భవతిగా చేశారటగా- అట్లా."

"ఐ సీ, ఒ.కె. నేనూ చూస్తాను, రేపు

కట్టు కథ

పత్రికా విలేఖరి : మీరు వ్రాసిన కట్టు కథలలో మీకు బాగా యిష్టమైన దేది?

రచయిత : ఈ ఏడాది నేను దాఖలు చేసిన రాబడిపన్ను స్టేటుమెంటు.

స్వర్గం - నరకం

యువకుడు : నా చెవిలో స్వర్గమో, నరకమో తేలిపోయే రెండు మాటలు చెప్పు!

యువతి : (చిరాకులో) విషం తీసుకో!

నిర్వచనము

పిరికివాడు : ప్రమాదకర పరిస్థితులలో, తన తల, తోక, కాళ్ళతో ఆలోచించేవాడు.

అభిప్రాయ భేదం

"ఏమిరోయి! నీ ఉద్యోగం ఊడిందంటగా!"

"అవును! అభిప్రాయ భేదం వచ్చింది."

"ఎవరెవరికి? నీకూ, నీ యజమానికేనా?"

"కాదు, క్యాషు బుక్కుకీ-ఇనస్పెక్టర్‌కీ..."

—కె. రామచంద్రరావు, గుడివాడ

ఉదయం మీరెలా తప్పించుకుంటారో?"

రమేష్ బయటికి వచ్చి వెంకటస్వామినీ, సుబ్బయ్యనూ అక్కడ కాపలా పెట్టి వెళ్ళాడు.

*　　*　　*

ఉదయం ఆరున్నర - ఏడు మధ్య

పన్నెండేళ్ళ కుర్రవాడు, అందమైన యూనిఫాం ధరించి ఆ హాస్టల్ కౌంటర్ దగ్గరి కొచ్చాడు.

"గుడ్మార్నింగ్ అంకుల్. అయామ్ మాస్టర్ రాజేష్. ఇంటెవెరీ సాండర్!"

"ఎస్. మాస్టర్ రాజేష్. నా పేరు గుర్నాథం. వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ?"

"మా అమ్మగారూ నాన్నగారూ రాత్రి మీ హోటల్లో బసచేశారట. వాళ్ళు మా స్కూల్ కేంపస్‌కి ఫస్ట్ బస్‌లో వస్తామన్నారు. రాలేదు.

"వాళ్ళ పేర్లు చెప్పు బాబూ-"

"శ్రీ సత్యారావు; శ్రీమతి నీలవేణి!"

గుర్నాథానికి అంతా అర్థమైపోయింది. వెంకటస్వామికి కేక వేశాడు. సరిగ్గా వెంకటస్వామి మెట్లు దిగేసరికి రమేష్ మోటార్ సైకిల్ చప్పుడు వినిపించింది. వెంకటస్వామి ఏదేదో వ్యథతో అటు చూస్తూ అయోమయంలో ఉండగా లోపలికి రాగానే గుడ్మార్నింగ్ చెప్పాడు.

రమేష్ జేబులోంచి రెండు కాగితాలు తీశాడు, "రాత్రి రూమ్ నెంబరు ముప్పై తిని వాళ్ళన్నారుగా ఆ కాగితాలు చూపిస్తు. అయ్యే గర్భం వినిపిస్తుంది."

"సార్." అన్నాడు గుర్నాథం.

"ఆఁ. ఏం?"

"ఈ కుర్రాడు...."

మిగిలిందంతా కుర్రాడే మాట్లాడాడు....

"ఇక్కడ డాండుండి పేరెంట్స్ వచ్చి ఇక్కడ బస్సులు రేస్ట్రావ్ అయి రాత్రాని మా స్కూల్ బస్ తీసుకొచ్చాంసార్. మా పేరెంట్స్‌ని పికప్ చెయ్యాలి."

రమేష్ నిస్సహాయంగా "మీ తల్లిదండ్రుల్ని నువ్వు గుర్తుపట్టగలవా?" అని అడిగాడు. అతని ఉద్దేశం "ఆ రూమ్‌లో ఉండాలి నవ్వక్తులు నీ తల్లిదండ్రులని నువ్వు సాక్ష్యం చెప్పగలవా?" అని.

మాస్టర్ రాజేష్ చిరునవ్వు నవ్వాడు "మీ తల్లిదండ్రుల్ని మీరే గుర్తుపట్టలేరా?" —[అతనన్నది "కెన్ యూనాట్ రికగ్నైజ్ యువర్ ఓన్ పేరెంట్స్?"] అని

ఇరవై మూడో నెంబరు తలుపు తెరిచి తెరవడంతో లోపల గడియ తీసి సత్యారావు చూశాడు. "హాయ్ డాడీ!" అంటూ గుర్నాథాన్ని తప్పించుకుని లోపలికి దూకాడు రాజేష్. లోపలికి వెళ్ళి వెళ్ళగానే "హాయ్ మమ్మీ!" అని తల్లిని కౌగలించుకున్నాడు.

"మమ్మీ! వీళ్ళెందుకు మిమ్మల్ని రక్షిస్తున్నారు? రాత్రి మీ రూంలో దొంగలు పడ్డారా?" అని అడిగాడు.